APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | శనివారం 26 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 88 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్

# పెట్టుబడుల వేట



- వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు
- పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ
- అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడిం.
- కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

**అమరావతి**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. క్లీన్ ఎనర్జీ నుంచి ఫార్మా, ఇండస్ట్రియల్ పార్కులు, ఎడిబుల్ ఆయిల్స్, టైర్ల తయారీ వరకు ఏపీని కొత్త పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. టోరెంట్, వెల్స్‌పన్, గోకుల్ ఆగ్రోస్, చిరిపాల్ గ్రూపులతో జరిగిన వరుస భేటీల్లో భారీ విస్తరణలకు రాష్ట్రాన్ని ఎంచుకోవాలని ఆహ్వానించారు. పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో - మిగతా3లో

## సహాయకచర్యలు

# వేగవంతం చేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన
- భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలి
- ఉన్నతాధికారులు, పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.






## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి

- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

# విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.

## నవంబర్ 1 నుంచి

# ఖరీఫ్ ధాన్యం సేకరణ



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు
- వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం
- ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది
- కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.

## పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్న షా





## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు

- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి

- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది



## ఉత్తరాంధ్రలో

# వరద నష్టం

- వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు
- నిండుకుండలా జలాశయాలు
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు
- ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి
- ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి.



**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. గాలివానలు వందల ఎకరాల్లో పంటలను దెబ్బతీశాయి. ఏజెన్సీల్లో జలాశయాలు నిండుకుండల్లా మారగా గెడ్డలు ఇంకా పొంగిపొర్లుతూనే ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురిసిన వర్షాలకు చాలా చోట్ల వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వెళ్లే మార్గం కుంగి రాకపోకలు నిలిచాయి. వాగుల ఉద్ధృతికి జీ.కే వీధి, పాడేరు, ముంచంగిపుట్టు జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. - మిగతా3లో

తెలుగు స్వరం
సామాన్యుడి గుండె చప్పుడు

రాయల సీమ
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా




## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: మంత్రి సవిత

### విద్యార్థినుల ఆటలు తిలకించిన మంత్రి సవిత

పెనుకొండ సెప్టెంబర్ 25
తెలుగు స్వరం:



పెనుకొండ మండలంలోని రాంపురం ఎం.జె.పి. బాలికల పాఠశాలను మంత్రి సవిత శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినుల విద్యా బోధన, వసతులు, ఇతర అంశాలను పరిశీలించిన మంత్రి, అనంతరం విద్యార్థినులు క్రీడల్లో పాల్గొంటున్న తీరును వీక్షించారు. సాయంత్రం సమయంలో విద్యార్థినులు వివిధ ఆటలు ఆడుతుండటాన్ని చూసిన మంత్రి సవిత వారితో కొద్దిసేపు ముచ్చటించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థినులు చదువులోనే కాకుండా క్రీడా రంగంలోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

# మన పరిషత్ పాలన ఇక మన మధ్య నుంచే..!!



.....ప్రజలకు మరింత చేరువగా పరిపాలన
.....కొత్తచెరువులో నూతన శ్రీసత్యసాయి జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి సవిత.
.... త్వరలోనే అన్ని శాఖల జిల్లా కార్యాలయాల నిర్మాణాలు పూర్తి చేస్తాం.
.... పాల్గొన్న... కలెక్టర్ శ్యాంప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.





కొత్తచెరువు సెప్టెంబర్ 26
తెలుగు స్వరం.

ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ అన్నారు. కొత్తచెరువులో నూతనంగా నిర్మించిన శ్రీసత్యసాయి జిల్లా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. నూతన జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా పరిపాలనా కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాలోనే జిల్లా పరిషత్ కార్యాలయాలు ఉండేవని, ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లాకు ప్రత్యేకంగా నూతన కార్యాలయం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. త్వరలోనే జిల్లాకు సంబంధించిన ఇతర - మిగతా3లో



# ప్రజల మధ్య పాలనకే....... 1నెల,1అసెంబ్లీ, 4ప్రోగ్రామ్స్...!!

.....ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహణ.
పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్.
......గ్రామంలోని రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి
..... నాగ సముద్రంలో...జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.
.....సమస్యలను పరిష్కరించాలనే ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం ఏర్పాటు
.....గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.



# పోలీసుల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శం..!!

.....కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తోంది
....త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ
....బిసి వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, సవితమ్మ
.....సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల సేవలు మరువలేనివి
.....సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి



# పోలీసుల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శం..!!

**అనంతపురం, సెప్టెంబర్ 25 తెలుగు స్వరం.** పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించడం వారి సేవలు సమాజానికి ఎంతో ఆదర్శమని బిసి వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ాూూ, ఎస్ సి టి పి సి, 2025-26 బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, శ్రీమతి సవితమ్మ ముఖ్యఅతిథిగా, సింగనమల ఎమ్మెల్యే శ్రీమతి బండారు శ్రావణి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్ పుష్పగుచ్ఛాలు అందించి వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ మాట్లాడుతూ.... పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందని పేర్కొన్నారు.

పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు.

సమాజం ప్రశాంతంగా నిద్రపోతుందంటే అక్కడ పోలీస్ వ్యవస్థ బలంగా ఉన్నట్లు అర్థమన్నారు. కష్టం వచ్చినా భయం వచ్చిన పండగలు వచ్చిన ప్రజలు పోలీసుల కోసం చూస్తారని పక్కన పోలీసు ఉంటే ప్రశాంతంగా గుండెల మీద చెయ్యి వేసుకుని కాలం గడుపుతామన్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకమన్నారు.

ఏ ఉద్యోగానికైనా ఒక టైం ఉంటుంది కానీ పోలీసులు ఎప్పుడూ 24 గంటలు ఉద్యోగంలోనే ఉంటారన్నారు.

అనుబంధాలు సంతోషాలు ఆనందాలు అన్ని వదులుకొని సమాజం కోసం పోలీసులు రేయింబవళ్లు పనిచేస్తుంటారని అందుకే పోలీసులు అన్నా... ఖాకీ దుస్తులు అన్నా... నాకు ఎంతో గౌరవం అన్నారు. సరిహద్దుల్లో ఉన్న సైనికుడు దేశ అంతర్గత శత్రువులతో నిరంతరం తలబడేది పోలీసు ఒక్కడే అన్నారు. ప్రస్తుతం 187 మంది పోలీసు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి జుఖుంంఅఅస్త్ర ూబ్ జుఖుతీఖుసవ



లో పాల్గొనడం జరిగిందని మీరు మీ తల్లిదండ్రులు ఈ సమాజం గర్వపడేలా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు.

ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని 2026-27 బడ్జెట్లో రూ.9,165 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ట్రైనీ కానిస్టేబుల్ లకు ఇచ్చే స్టైఫండ్ పెంచడం జరిగిందని గతంలో రూ.4,500 ఇస్తే కూటమి ప్రభుత్వం స్టైఫండ్ ను ఏకంగా రూ.12,000 లకు పెంచడం జరిగిందన్నారు.

కూటమి ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భద్రతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. కానిస్టేబుల్ నుంచి డిజిపి స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు.

పోలీసులకు టీఏ,డీఏ మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తున్నామని ఈ నెలలోనే రెండు డిఏ లు కూడా చెల్లించడం జరిగిందన్నారు.

70, 75 ఏళ్లు నిండిన రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ పెన్షనర్లకు క్వాంటం పెన్షన్ ను పునరుద్ధరించామన్నారు. 14వ బెటాలియన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.

కూటమి ప్రభుత్వం పోలీసుల గౌరవం పెంచేలా చర్యలు తీసుకుని వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం సింగనమల ఎమ్మెల్యే శ్రీమతి శ్రావణి మాట్లాడుతూ..... తొమ్మిది నెలల కఠినమైన ఇండక్షన్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ శాఖలోకి అధికారికంగా అడుగుపెడుతున్న ట్రైనీ పోలీసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

పోలీస్ యూనిఫామ్ కేవలం ఒక ఉద్యోగానికి గుర్తింపు కాదని అది బాధ్యతకు, క్రమశిక్షణకు ధైర్యానికి ప్రజాసేవకు ప్రతీక అన్నారు. యూనిఫామ్ ధరించిన ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు సామా...

# అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడింది.

అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ సుడిగాలి పర్యటన చేపట్టారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో జరిగిన చర్చల్లో ఫార్మా రంగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వైజాగ్ ప్లాంట్ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సౌర, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులకు కూడా ఏపీ అవకాశాలను వివరించారు. ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్ రంగాల్లో టోరెంట్ పవర్ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపట్టాలని సూచించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలను సమీర్ మెహతా లోకేశ్?కు వివరించారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యమని ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని చైర్మన్ సమీర్ మెహతా వెల్లడించారు.

**కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు**

వెల్స్‌పన్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో చర్చల్లో కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన పెట్టారు. టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్, గ్రీన్ అమోనియా యూనిట్లను ఒకే వేదికపై ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా ఆహ్వానించారు. గత ఏడాది దావోస్‌లో చంద్రబాబుతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనల పురోగతిని ఇరువురు సమీక్షించారు. వెల్స్‌పన్ గ్రూప్ ఇప్పటికే రాష్ట్రంలో చేపట్టిన కార్యకలాపాలను నితిన్ జైన్ వివరించారు. కర్నూలు, కడప జిల్లాల్లో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును సంస్థ నిర్వహిస్తోందన్నారు. కాకినాడ--శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్



కోసం ఏపీజీడీసీకి, రిలయన్స్ కేజీ-డీ6 ప్రాజెక్టుకు పైపులను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

**విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్**

గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కనుభాయ్ జె.ఠక్కర్‌తో భేటీలో నెల్లూరులోని ప్రస్తుత ప్లాంట్ విస్తరణకు ప్రతిపాదన వచ్చింది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. కృష్ణపట్నంలో రోజుకు 1,400 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వంటనూనె రిఫైనరీ 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కనుభాయ్ ఠక్కర్ తెలిపారు. కాండ్ల, కృష్ణపట్నం, హల్దియా, మంగుళూరులో సంస్థకు ప్లాంట్లు ఉన్నాయని దక్షిణాది మార్కెట్ల కోసం మరింత విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

చిరిపాల్ గ్రూప్ ఎండీ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూ సోలార్ సీఈఓ వినయ్ థదానితో జరిగిన సమావేశంలో విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్‌పై చర్చించారు. మౌలిక వసతులు, రోడ్డు కనెక్టివిటీ, విధానపరమైన మద్దతు వంటి అంశాలను లోకేశ్ వివరించారు. విశాఖలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ఉన్న అనుకూలతలను తెలియజేస్తూ పెట్టుబడికి ఆహ్వానించారు. టైర్ల తయారీ యూనిట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని బ్రిజ్ మోహన్ చిరిపాల్ తెలిపారు.

**52 దేశాలకుపైగా ఉత్పత్తులు**

చిరిపాల్ గ్రూప్ కార్యకలాపాల విస్తృతిని బ్రిజ్ మోహన్ వివరించారు. నందన్ డెనిమ్, విశాల్ ఫ్యాబ్రిక్స్, నందన్ టెర్రీ వంటి వస్త్ర ఉత్పత్తులతో పాటు చిరిపాల్ పాలీఫిల్మ్స్, గ్రూ సోలార్, రసాయన ఉత్పత్తులను సంస్థ ఎగుమతి చేస్తోందన్నారు. 52కుపైగా దేశాలకు తమ ఉత్పత్తులు చేరుతున్నాయని తెలిపారు. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్‌లో ఇప్పటికే తయారీ యూనిట్లు ఉన్నాయని వెల్లడించారు.

# నలుగురు జెన్‌జీలకు కోటంరెడ్డి టిక్కెట్లు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త నాయకత్వానికి బాటలు వేసే దిశగా అధికార కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. రాజకీయాల్లో పేరుకుపోయిన సంప్రదాయ మూస ధోరణిని బద్దలు కొడుతూ, డిజిటల్ యుగంలో పెరిగిన జెన్ జీ యువతను ప్రత్యక్ష ప్రజా జీవితంలోకి ఆహ్వానించాలన్న సరికొత్త కాన్సెప్ట్‌ను తెరపైకి తెస్తోంది. తలలు పండిన తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలన్న పాతకాలపు నిబంధనలను పక్కనపెట్టి, సమాజం పట్ల బాధ్యత, సామాజిక చైతన్యం, యువ రక్తంలో ఉన్న ఫైర్‌ను గుర్తించి వారిని కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా నిలబెట్టేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసింది. ఈ విప్లవాత్మక మార్పునకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం ఒక బలమైన నాందిగా నిలిచింది. తన నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థ డివిజన్లలో నలుగురు యువ జెన్ జీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా, వారి ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తానే స్వయంగా భరిస్తానని ఆయన ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజకీయాలంటే కేవలం ధనబలం, కుల సమీకరణాలు, పాతతరం నేతలకే పరిమితం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రజల్లోకి పంపింది. ఇదే మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నగరాలు, మేజర్ మున్సిపాలిటీల్లో అమలు చేసి, విద్యావంతులైన యువతను రాజకీయాల్లోకి లాగాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఓటరు నాడిని పరిశీలిస్తే.. సాంకేతికత, ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వాన్నే నేటి తరం కోరుకుంటోంది. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే యువతీయువకులు పాలనా వ్యవస్థలో భాగస్వాములయితే స్థానిక సంస్థల పనితీరు సమూలంగా మారుతుందని కూటమి విశ్లేషిస్తోంది. ఈ సరికొత్త ప్రయోగం వెనుక ఉన్న అసలు రాజకీయ లక్ష్యం భవిష్యత్ నాయకత్వ నిర్మాణం . టీడీపీ, జనసేన శ్రేణుల్లో రాబోయే రెండు మూడు దశాబ్దాల రాజకీయాలను శాసించగల బలమైన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ మున్సిపల్ పోరు నుంచే తయారు చేయాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, డివిజన్ స్థాయి నుంచే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులను తీర్చిదిద్దడం వల్ల పార్టీల సంస్థాగత పునాదులు మరింత పటిష్టమవుతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీల బలపరీక్షగానే కాకుండా.. సంప్రదాయ పాతతరం రాజకీయాలకు, ఆవేశం-ఆలోచన కలగలిసిన కొత్తతరం ఆలోచనలకు మధ్య జరిగే పరివర్తనగా మారనున్నాయి. యువతకు టిక్కెట్లు ఇవ్వడంతో పాటు వారిని గెలిపించుకోగలిగితే, ఏపీ రాజకీయాల్లో ఇదొక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. ఒకప్పుడు రాజకీయాలంటే భయపడి దూరంగా ఉన్న విద్యావంతులైన యువత, నేడు స్థానిక పాలనను తమ చేతుల్లోకి తీసుకునేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభపరిణామం అవుతుందనడంలో సందేహం లేదు.

## మన పరిషత్ పాలన ఇక మన మధ్య నుంచే..!!

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయాల నిర్మాణాన్ని కూడా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో సుమారు47 మంది అధికారులు విధులు నిర్వహించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. దీంతో జిల్లా పరిషత్ పరిపాలన ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి సులభంగా తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ సేవలను వేగంగా పొందేందుకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి జిల్లా పరిషత్ ద్వారా మరింత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. వీఎస్‌జీఆర్‌ఎం ద్వారా అందుతున్న నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గతంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో కూడా పలు అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు సంబంధించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించిన మంత్రి సవితమ్మ, ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాకు ప్రత్యేకమైన పారిశ్రామిక, మౌలిక వసతుల అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలో కియా వంటి అంతర్జాతీయ స్థాయి దిగ్గజ కంపెనీలు ఉన్నాయని, గొల్లపల్లి రిజర్వాయర్ వంటి కీలక మౌలిక వసతులు కూడా జిల్లాలో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పారిశ్రామిక, మౌలిక వనరులను సమర్థంగా వినియోగించుకుని మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. సత్యసాయి జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య పాలనకే.......

## 1నెల,1అసెంబ్లీ, 4ప్రోగ్రామ్స్...!!

**అనంతపురం, సెప్టెంబర్ 25 తెలుగు స్వరం.** గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో శుక్రవారం "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహించగా, ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. ఇందులో ప్రజల నుంచి 45 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ?రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని ఎంపిక చేసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఇంతకుముందు రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, దీని ద్వారా పెండింగ్‌లో ఉన్న అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని,? తాగునీరు, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల సమస్యల్లో ఎలాంటి గొడవలు ఉండవని, అభ్యర్థనలు ఉన్నప్పుడు నిధుల లభ్యతను బట్టి పరిష్కరిస్తామన్నారు. కానీ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులతో పాటు ప్రజల సహకారం కూడా చాలా అవసరం అని, సహకారం లేకపోతే కొన్ని సమస్యలను పరిష్కరించడం సాధ్యపడదని, ?అందుకే ఈ కార్యక్రమాన్ని కార్యాలయాలకే పరిమితం చేయకుండా నేరుగా గ్రామసభ రూపంలో ఇక్కడికే వచ్చి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో నాలుగు వారాల పాటు వరుసగా నాగసముద్రం గ్రామానికి రావడం జరుగుతుందన్నారు. మొదటి, రెండవ వారం అర్జీలు స్వీకరించడం, వాటిని సమగ్రంగా లెక్కించడం జరుగుతుందని, రెండు, మూడో వారం క్షేత్రస్థాయి పరిశీలన అవసరమైన భూములను సర్వేయర్, విఆర్వో, తహశీల్దార్ బృందం నేరుగా వెళ్లి తనిఖీ చేస్తారని, నాలుగో వారం పరిశీలించిన అంశాలపై సరైన నిర్ణయం తీసుకుని, పరిష్కార మార్గాన్ని లేదా సంబంధిత ఆర్డర్‌ను మీకు అందజేస్తామన్నారు. ?సివిల్ వివాదాలు, ఇరువర్గాల మధ్య కోర్టు పరిధిలో ఉన్న అంశాలను మాత్రమే నేరుగా పరిష్కరించలేమని, మిగిలిన సమస్యలను గ్రామసభ ద్వారా పారదర్శకంగా, అందరి సమక్షంలో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలందరూ తమ వద్ద ఉన్న రెవెన్యూ సమస్యలను మొదటి రెండు వారాల్లోనే అధికారులకు తెలియజేయాలని, అర్జీలు సమర్పించిన వారు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఇచ్చిన అర్జీలపై చేపట్టిన చర్యల వివరాలను 3వ లేదా 4వ వారంలో అధికారు బృందం వివరంగా వెల్లడిస్తుందని, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేసి గ్రామంలోని రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ?రైతాంగానికి మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వమని ఖచ్చితంగా చెప్పవచ్చన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, అది అన్నదమ్ముల పంపకాలు కావచ్చు, భూమి సరిహద్దు సమస్యలు లేదా ఇతర పొలం సమస్యలు కావచ్చు, ఏ సమస్య ఉన్నా రైతులు కలెక్టరేట్‌కి, ఎమ్మార్వో లేదా ఆర్డీవో కార్యాలయాలకి తిరిగే పనిలేకుండా, ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశంతో సీఎం ఆదేశాలు ఇచ్చారని, ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించాలని సూచించడం జరిగిందన్నారు. ?అందులో భాగంగా, దాదాపు 16 వేల ఎకరాల భూమి కలిగిన నాగసముద్రం గ్రామంలో రైతులకు ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాల పాటు కొనసాగుతుందని, ఈరోజు, వచ్చేవారం మీ అర్జీల ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, మూడో వారం ఇక్కడే పరిష్కారమయ్యే వాటికి క్లియరెన్స్ ఇస్తారని, ఆ తర్వాత నాలుగో వారానికల్లా పూర్తి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ?రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి నేరుగా వారి ఖాతాల్లోనే ఆర్థిక సాయం అందిస్తున్నారని, రైతులందరూ బాగుండాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. గ్రామానికి, మన ఇంటి వద్దకే అధికారులు వచ్చారని, రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడిఓ దేవదాసు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి-- మంత్రి సవిత

**మంత్రి సవితను కలసిన నూతన సీఐ**



పెనుకొండ సెప్టెంబర్ 25 తెలుగు స్వరం: పెనుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్ మంత్రి సవితను ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేలా విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టి, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని మంత్రి సూచించారు.

## కళాశాలలోనే ఆధార్, బయోమెట్రిక్ అప్డేట్ సౌకర్యం





**పెనుకొండ సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** పెనుకొండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆధార్, బయోమెట్రిక్ అప్డేషన్ క్యాంప్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆధార్, బయోమెట్రిక్ వివరాల అప్డేషన్ కోసం విద్యార్థులు బయటకు వెళ్లి సమయం వృథా చేసుకోకుండా కళాశాలలోనే ఈ సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ తెలిపారు. క్యాంపులో గుట్టూరు డిజిటల్ అసిస్టెంట్ జే. దొరబాబు విద్యార్థుల ఆధార్, బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేశారు. కళాశాలలోనే క్యాంప్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సులభంగా సేవలను వినియోగించుకున్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి -- గ్రామ రెవెన్యూ సహాయకులు

**తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష కొనసాగింపు**



**పెనుకొండ సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు శుక్రవారం పెనుకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షను కొనసాగించారు. తమ సమస్యలను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందన లేకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణమే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ నిరసనను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంజనప్ప, నరసప్ప, లక్ష్మి, రాజేశ్వరి తదితర గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## ఉలవ సాగు పై దృష్టి సారించాలి ఏవో లోకేశ్వర్ రెడ్డి.....

**ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకుంటే ప్రభుత్వ సాయం రైతులు పొందగలరు మండల వ్యవసాయ అధికారి....**



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 25 తెలుగు స్వరం (బ్యూరో)** మండలంలో కొద్దిపాటి వర్షం కురుస్తున్నడం వల్ల రైతులు ఉలవ సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలానికి ప్రభుత్వం ఉలవ సాగు కోసం రైతులకు సంబంధించి 400 కింటాల ఉలవలు మంజూరు చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా శుక్రవారం నంబుల పూలకుంట వ్యవసాయ గోధుమలోరైతులకు రాయితీతో ఉలవలను పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఉలవల పంపిణీ కార్యక్రమానికి మండల తెదేపా కన్వీనర్ శ్రీరామ నాయుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్ ఉలవల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పంపిణీ చేశారు. ఒక రైతు విస్తీర్ణం బట్టి 10 కిలో ఉలవలను 80 శాతం సబ్సిడీతో రూ. 148 రూపాయలు చెల్లించి రైతులు పొందవచ్చునని ఏవో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉలవలు అవసరమైన రైతులు ఆ రెవెన్యూ గ్రామ రైతు సేవ కేంద్రముకు వెళ్లి రైతుకు సంబంధించి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, అందజేసినట్లయితే ఉలవలు పొందవచ్చునని తెలిపారు.

## ఆల్బండెజోలు మాత్రలు పంపిణీ



**సోమందేపల్లి సెప్టెంబర్ 25, తెలుగు స్వరం:** మండలంలోని పాపిరెడ్డిపల్లి వద్ద కే. జి. బి. వి పాఠ శాల లో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూళన దినం సందర్భంగా ఆల్బండెజోలు మాత్రలను వైద్యాధికారి డా. ఓంకార్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు ఏ విధంగా శరీరం లోకి ప్రవేశిస్తాయి, వాటివల్ల పిల్లలలో వచ్చే ఆరోగ్య సమస్యల వలన పిల్లలలో చురుకుదనం లేకపోవడం, చదువు మీద ఆసక్తి లేకపోవడం ద్వారా ఉన్నత చదువులు చదవక పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల లోను, అంగన్వాడీ కేంద్రాలలోనూ కళాశాలలో ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 8501 మందికి ఈ ఆల్బండాజోలు మాత్రలు భోజనం తర్వాత వేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య పర్యవేక్షక బృందం పార్వతమ్మ, రవీంద్ర, శ్యామలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, కే. జి. బి. వి ఎస్. ఓ రమాదేవి, గంగమ్మ, శిరీష, అయిషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహారాజా గణపతి భారీ శోభాయాత్ర

**గట్టి పోలీస్ బందోబస్తు,**

**ఆటో ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించిన నిర్వాహకులు**



**అమరాపురం సెప్టెంబర్ 25 తెలుగు స్వరం,** మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మహారాజా గణపతి శోభాయాత్రను ఎస్సై వలీ భాష ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నడమ భారీ స్థాయిలో నిర్వహించడానికి శ్రీ వరసిద్ధి వినాయక యువక సేవా సంగం సభ్యులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక యువక సేవా సంఘం సభ్యులు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, వాది రాజు, బాలాజీ, కాంతచారి,రాఘవేంద్ర, ప్రసాద్, నవీన్, హరి లింగేశ్వర, దీక్షిత్ తదితరులు తెలిపారు. శనివారం జరిగే వినాయకుని భారీ శోభయాత్ర కార్యక్రమంలో అర్జున అంబారి ఏనుగు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని అదేవిధంగా కేరళ రాష్ట్రం నుండి శ్రీ శక్తి కళారూపం, మహిళా వీరవాసి, కోయంబత్తూరు రోబో బొమ్మలు, బెల్తంగడివాల కరంగా మరియు బొమ్మల నృత్యం, కంప్లీ తాషా డ్రమ్ మరియు డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. కావున మహారాజా గణపతి భారీ శోభాయాత్రకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నవభారత నిర్మాణానికి శ్రమించిన నిత్య శ్రామికుడు దీన దయాల్ ఉపాధ్యాయ.

**ఘనంగా దీన దయాళ్ జయంతి వేడుకలు.**



**అమరాపురం సెప్టెంబర్ 25. తెలుగు స్వరం :** నవభారత నిర్మాణానికి తన జీవితాంతం శ్రమించిన నిత్య శ్రామికుడు దివంగత పండిట్ దీన్ దయాల్ఉపాధ్యాయుని. నేటి తరానికి. రాబోయే తరానికి పండిట్ దీన దయాల్ఆదర్శప్రాయుడు అని రాష్ట్ర బిజెపి నాయకులు. సింగల్ విండో డైరెక్టర్ ఎస్ .చంద్రశేఖర్ పేర్కొన్నారు. మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలోని 209..210. బూత్లలో దివంగత పండిట్ దయాల్ ఉపాధ్యాయ110. వ. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జన సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఏకాత్మ త. మానవతవాదం సిద్ధాంతకర్త. నవభారత నిర్మాణమేలక్ష్యంగా నవభారత నిర్మాణ మవ్వాలని నిరంతరం పోరాడి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు దివంగత ఉపాధ్యాయులు అని ఆయన తెలిపారు. భారతీయ జన సంఘ పూర్వ అధ్యక్షులుగా ఉన్న కాలంలోనే దేశ సమైక్యతకు. దేశ సమగ్రతకు. దేశ సార్వభౌమత్వానికి. నవభాత నిర్మాణానికి తన జీవితాంతం నిరంకుటితదీక్షతో నీతి నిజాయితీగా పనిచేసిన గొప్ప మానవతవాది పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయుని ఆయన తెలిపారు. నేటి యువత కూడా దివంగత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయుని ఆదర్శంగా తీసుకొని నవభారత నిర్మాణానికి తమ వంతు కృషి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు లింగప్ప. గుడిబండ బిజెపి మండల్ అధ్యక్షులు పలారం ఉమేష్. రవీంద్ర శశికుమార్ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం..!!

**ఐక్యతతో ముందుకు సాగాలి: ఉషశ్రీ చరణ్**



**పెనుకొండ సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** పెనుకొండ మండలంలోని నాగలూరు, అడదాకులపల్లి పంచాయతీలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డులను ఆ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఆమె ఆత్మీయంగా మమేకమయ్యారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యతతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలమని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఐడీ కార్డుల పంపిణీతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో పెనుకొండ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఖాతాదారులుబీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజ గోపాలకృష్ణ....



**కదిరి, నంబుల పూలకుంట,సెప్టెంబర్ 25 తెలుగు స్వరం (బ్యూరో)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ డి బి ఖాతాదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కదిరి ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ గోపాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ నాయక్ సూచించారు. కదిరి మండలం కదిరికుంట్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ డి.కృష్ణప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా కృష్ణప్పకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చేయించిన విషయాన్ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ యుగంధర్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల సహకారంతో అవసరమైన పత్రాలను సమర్పించగా, బీమా క్లెయిమ్ మొత్తం కృష్ణప్ప నామిని డి.గంగాదేవి ఖాతాలో చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం కదిరి ఎస్‌బీఐలో నిర్వహించిన కార్యక్రమంలో బీమా క్లెయిమ్‌కు సంబంధించిన డమ్మీ చెక్కును చీఫ్ మేనేజర్ గోపాలకృష్ణ నామిని డి.గంగాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే బీమా పథకాలను ప్రతి ఖాతాదారుడు వినియోగించుకోవాలని సూచించారు. ఎస్‌బీఐ అందిస్తున్న ప్రమాద బీమా పథకాలను కూడా అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కు సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కు సంవత్సరానికి రూ.436 ప్రీమియంతో జీవిత బీమా సౌకర్యం ఉంటుందని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏడబ్ల్యూఓ వంశీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ నరసింహమూర్తి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి, నారాయణ, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా రావాలి చిలకం మధుసూదన్‌రెడ్డికి ఆహ్వానం



**గోరంట్ల సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** గోరంట్ల మండలం మందలపల్లి గ్రామంలో ఈనెల 27న నిర్వహించనున్న జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డిని గోరంట్ల మండల జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్, పెనుకొండ నియోజకవర్గ నాయకుడు అనిల్‌కుమార్, మండల నాయకులు రమేష్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

**-- వందేమాతరం మన దేశ భక్తి, ధైర్యం, త్యాగం కి చిరునామా**



**సోమందేపల్లి సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** వందేమాతరం గీతం మన దేశ భక్తి, ధైర్యం, త్యాగం కి చిరునామా అని ఎస్ఐ సుధాకర్ యాదవ్, బీజేపీ యువనాయకులు పార్థసారథి రెడ్డి, విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో వందేమాతరం గీతం కు 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వందేమాతరం గీతంను ప్రవేట్ పాఠశాల విద్యార్థులు అధికారులు నాయకులు ఆలపించారు. తొలుత పురవీధులలో భారత్ మాతాకీ జై అంటూ ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. బన్కిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతంకు నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని సరస్వతి విద్యామందిరం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు....

## నేతన్నల సమస్యలు లను పట్టించుకొని ప్రభుత్వం

**-- చేనేత, పవర్ లూమ్స్ కార్మికులతో మాట మంతి**

**-- గుడ్ మార్నింగ్ సోమందేపల్లి లో మాజీ మంత్రి ఉషశ్రీ**





**సోమందేపల్లి, సెప్టెంబర్ 25 తెలుగు స్వరం:** చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, అర్హులైన్ ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గీతా నగర్ లో గుడ్ మార్నింగ్ వైసీపీ లీడర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఇంటింటికి వెళ్లి చేనేత, పవర్ లూమ్స్ కార్మికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఉంది, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరు ఇప్పుడు ఎలా ఉంది అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన చేనేత కార్మికుల కు సంక్షేమ పథకాలు అందలేదని కార్మికులు వాపోయారు. మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది, అందరికి న్యాయం చేస్తాం అని ఉషశ్రీ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, నాయకులు డీసీ అశోక్, నారాయణ రెడ్డి, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, గట్టు మంజు, దేవాంగం ప్రసాద్, సాయిరాం, గూడూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881